చిన్నకథ

ఇంటిముందు రిక్షా ఆగిన చప్పుడు. రిక్షా వాడు "జగన్నాథం గారిల్లిదే ఉండీ?" అని పక్కింటివారిని అడగటం, కంటముంట్లోనుంచి సుందరమ్మ విందిష్టం లోపున కుయున్నా నేవుంచి తమ యింటికి చుట్టాలు ఎవరో వచ్చివుంటారనుకుని, సుందరమ్మ వీధి తలుపు తీసి చూసింది. పక్కింటివాళ్ళు తమ యిల్లు చూపించారేమో, ఒక పదహారేళ్ళమ్మాయి పళ్ళాలుగట్టిన కుర్రాడు యింటి వైపు వచ్చుతున్నారు. వర్షంలో పూర్తిగా తడిసిపోయారు చిన్న బెడ్డింగును కుర్రాడు పుచ్చుకుని గబగబ వసారాలోకి వచ్చాడు తమ చుట్టాలు ఎవరో సుందరమ్మకు అంతు పట్టలేదు. ఒక వేళ ఎప్పుడన్నా మాసినా జ్ఞాపకంచాలదు కూడా.

సుందరమ్మనుచూసి కుర్రవాడు ఏదో అడగబోయాడు. ఆమాట వెలుపలికి రాకముందే సుందరమ్మ "రండమ్మా....లోపలికి రండి. వర్షంలో పూర్తిగా తడిసిపోయారు....పాపం. ..ముందు బట్టలు మార్చుకోండి" అంది.

పదహారేళ్ళమ్మాయి సంకోచిస్తూ "జగన్నాథం గారిల్లేదాండీ?" అంది.

"ఇదేనమ్మా వారు బజారుకు వెళ్ళారు ఇప్పుడేవస్తారు. . ముందు బట్టలు మార్చుకోండి" అంటూ, కంపటిమీద కాఫీ నీళ్ళు పడ వేయటానికి సుందరమ్మ లోపలికి వెళ్ళింది. ఈలోగా కుర్రవాడు రిక్షావాడికి డబ్బులిచ్చి పంపేశాడు. బెడ్డింగు లాంచి చిరిగినుకుని ఆ అమ్మాయి పాడి బట్టలు కట్టుకుని తల తుడుచుకుంది. సుందరమ్మ వంటయింట్లో కంపటి మంటచేస్తూ కాఫీనీళ్ళు త్వరగా కాగే ఏర్పాట్లు చేస్తోంది. కుర్రవాడు కూడా బట్టలు మార్చుకున్నాడు.

సుందరమ్మ వంటయింట్లోనుంచి వచ్చి చూపలేసి యిద్దరినీ కూర్చోమంది. అమ్మాయి కుర్రవాడు యిద్దరూ కూర్చున్నారు. వస్త్రంలో పూర్తిగా తడిసిపోయారు చిన్న బెడ్డింగును కుర్రాడు పుచ్చుకుని గబగబ వసారాలోకి వచ్చాడు తమ చుట్టాలు ఎవరో సుందరమ్మకు అంతు పట్టలేదు. ఒక వేళ ఎప్పుడన్నా మాసినా జ్ఞాపకంచాలదు కూడా.

సుందరమ్మనుచూసి కుర్రవాడు ఏదో అడగబోయాడు. ఆమాట వెలుపలికి రాకముందే సుందరమ్మ "రండమ్మా....లోపలికి రండి. వర్షంలో పూర్తిగా తడిసిపోయారు....పాపం. ..ముందు బట్టలు మార్చుకోండి" అంది.

పదహారేళ్ళమ్మాయి సంకోచిస్తూ "జగన్నాథం గారిల్లేదాండీ?" అంది.

"ఇదేనమ్మా వారు బజారుకు వెళ్ళారు ఇప్పుడేవస్తారు. . ముందు బట్టలు మార్చుకోండి" అంటూ, కంపటిమీద కాఫీ నీళ్ళు పడ వేయటానికి సుందరమ్మ లోపలికి వెళ్ళింది. ఈలోగా కుర్రవాడు రిక్షావాడికి డబ్బులిచ్చి పంపేశాడు. బెడ్డింగు లాంచి చిరిగినుకుని ఆ అమ్మాయి పాడి బట్టలు కట్టుకుని తల తుడుచుకుంది. సుందరమ్మ వంటయింట్లో కంపటి మంటచేస్తూ కాఫీనీళ్ళు త్వరగా కాగే ఏర్పాట్లు చేస్తోంది. కుర్రవాడు కూడా బట్టలు మార్చుకున్నాడు.

సుందరమ్మ వంటయింట్లోనుంచి వచ్చి చూపలేసి యిద్దరినీ కూర్చోమంది. అమ్మాయి కుర్రవాడు యిద్దరూ కూర్చున్నారు.

"మీ తమ్ముడా?" అడిగింది సుందరమ్మ.

"అవునవ్వట్లు" తలవూపింది అమ్మాయి.

"ఏవూరునుంచమ్మా వస్తున్నారు?" అంటూ అడిగింది సుందరమ్మ. తన భర్త తరఫు బంధువర్గంలో మూడువంతులకుపైగా వాళ్ళను తను ఎన్నడూ చూడలేదు. వాళ్ళంతా పినతల్లి పెత్తల్లి బిడ్డలు, మొత్తం పాతికమంది దాకా వున్నారట ఏ ముగ్గురినో తను చూసింది. అంటే .. ఈవిధంగా తెలియకపోవటంవల్ల సుందరమ్మకు చాలా యిబ్బందిగానే వుండేది ఎవరువచ్చినా తను ముభావంగా వూరుకుని, తనభర్త "ఉన్నారు—లేరు"అని పరాయివాళ్ళకు సమాధానమిచ్చినట్లుగా యివ్వవలసివచ్చేది. అదే వారి తిమ్మిళ్ళుగాని ఇంకా దగ్గరబంధువులు వస్తే ఎంత అప్రతిష్ట ...

అందుకనే ఆ అమ్మాయిని "ఏవూరు నుంచమ్మా రావటం?" అని అడిగింది. ఆ వూరును పట్టైనా తెలుసుకుందా మనుకుంది.

పదహారేళ్ళమ్మాయి చిన్నగా నవ్వుతూ "బెజవాడ నుంచండీ ...."అంది. సుందరమ్మ ప్రాణం గతుక్కుమంది.

తన వినమామ కూతురు, కొడుకేమో అడిగిస్తే....ఏనా ఆలోచించింది పెళ్ళి వాటికి ఆ పిల్ల ఎనిమిదేళ్ళది. పెళ్ళయి నాలాలుగు సంవత్సరాలే కదా అయింది. ఇంత వయస్సు పిల్ల తనకు అడగిస్తే లేవే లేదు. పైగా ఆ అమ్మాయి బెజవాడ అంటోంది....సరిగ్గా నిర్ణయానికి రాలేక సుందరమ్మ ఆలోచనలో పడింది.

"అంతా కులాసా" అడిగింది సుందరమ్మ. అవునన్నట్లుగా ఇద్దరూ తలవూపారు.

ఇంకా చేయదగ్గ కుశల ప్రశ్నలు. సుందరమ్మకు తోచలేదు. కొంచెంసేపు మౌనంగా వుంది. మెల్లిగా మాట్లాడుతూ "నీ పేరేమ్మా ?" అంది.

"జానకి"

"తమ్ముడి పేరు"

"రాఘవ"

"కాఫీకి నీళ్ళు పడేశాను. కాగి వుంటాయి ఇప్పుడే కాఫీ కలిపిఇస్తానమ్మా" అంటూ సుందరమ్మ వంట యింట్లోకి వెళ్ళిపోయింది.

వర్షం ఇంకా అలా కురుస్తూనే వుంది. కొద్దంతా బురద మయంగా వుంది కంకర వేసి, పైన రబ్బీస్ మూలాన జారుడుగా వుంది....అక్కయ్య తమ్ముడి వైపు చూసి "ఏవూరు నుంచమ్మా రావటం?" అని అడిగింది. ఆ వూరును పట్టైనా తెలుసుకుందా మనుకుంది.

పదహారేళ్ళమ్మాయి చిన్నగా నవ్వుతూ "బెజవాడ నుంచండీ ...."అంది. సుందరమ్మ ప్రాణం గతుక్కుమంది.

తన వినమామ కూతురు, కొడుకేమో అడిగిస్తే....ఏనా ఆలోచించింది పెళ్ళి వాటికి ఆ పిల్ల ఎనిమిదేళ్ళది. పెళ్ళయి నాలాలుగు సంవత్సరాలే కదా అయింది. ఇంత వయస్సు పిల్ల తనకు అడగిస్తే లేవే లేదు. పైగా ఆ అమ్మాయి బెజవాడ అంటోంది....సరిగ్గా నిర్ణయానికి రాలేక సుందరమ్మ ఆలోచనలో పడింది.

"అంతా కులాసా" అడిగింది సుందరమ్మ. అవునన్నట్లుగా ఇద్దరూ తలవూపారు.

ఇంకా చేయదగ్గ కుశల ప్రశ్నలు. సుందరమ్మకు తోచలేదు. కొంచెంసేపు మౌనంగా వుంది. మెల్లిగా మాట్లాడుతూ "నీ పేరేమ్మా ?" అంది.

"జానకి"

"తమ్ముడి పేరు"

"రాఘవ"

"కాఫీకి నీళ్ళు పడేశాను. కాగి వుంటాయి ఇప్పుడే కాఫీ కలిపిఇస్తానమ్మా" అంటూ సుందరమ్మ వంట యింట్లోకి వెళ్ళిపోయింది.

వర్షం ఇంకా అలా కురుస్తూనే వుంది. కొద్దంతా బురద మయంగా వుంది కంకర వేసి, పైన రబ్బీస్ మూలాన జారుడుగా వుంది....అక్కయ్య తమ్ముడి వైపు చూసి

విజయవాడ హిందీ ప్రేమీమండలి కార్యవర్గ సభ్యులు మండలి ఆధ్వర్యాన ఇటీవల విజయవాడలో ప్రారంభించబడిన శిక్షణ తరగతులను నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు కలిసి తీయించుకున్న ఫోటో

మర్యాదహీనులు ★

రచన "కే రా"

ముసి ముసి నవ్వులు నవ్వింది. తమ్ముడు నోటికి చేయి అడ్డం పెట్టుకుని చప్పుడు కాకుండా నవ్వేశాడు.

గాలి వేగానికి పక్కనుకు వరిగి పోతున్న గొడుగును, వస్త్రం మీద పడకుండా పట్టుకుంటూ జగన్నాథం ఇల్లు చేరుకున్నాడు ఒక్కసారిగా దీర్ఘంగా శ్వాస విడుస్తూ "అమ్మయ్య బ్రతికాం" అనుకున్నాడు. ఎదురుగా తీపివున్న తలుపును చూసి, పెళ్ళాన్నికూడా పిలవాల్సిన అవసరం లేకుండా మధ్య ఇంట్లోకి వచ్చి, గొడుగును నేలమీద ఆనిపెట్టాడు వెనక్కి తిరిగి చూసి ఒక్కసారిగా ఆశ్చర్యపోయి "ఎప్పుడొచ్చారోరా ?" అన్నాడు.

తన భర్త చేసిన ప్రశ్న వినపడేసరికే సుందరమ్మ రెండు గ్లాసులలో కాఫీ తీసుకొచ్చి అమ్మాయి, అబ్బాయికిచ్చింది.

"ఇప్పుడే వచ్చాం..... .." అంది అమ్మాయి

కుర్రవాడు గ్లాసు తీసుకుని కాఫీ చప్పరించాడు. తీపుగా వుండేసరికి వెంటనే మళ్ళీ ఒక గుక్క పీల్చాడు.

"పాపం ఇల్లు వెతుక్కుంటూ వచ్చారు వర్షంలో పూర్తిగా తడిసిపోయారు..... .." అంది సుందరమ్మ.

వంట ఇంట్లోకి వెళ్ళింది సుందరమ్మ. జగన్నాథం మళ్ళీ. "నాన్నా అంతా కులాసా" అన్నాడు అవునన్నట్లు ఇద్దరూ తలవూపారు. అమ్మాయి కాఫీ త్రాగి గ్లాసు కింద పెట్టింది. కుర్రవాడు ఆక్కగారి గ్లాసు దగ్గరనే తన కాఫీ గ్లాసు కూడా పెట్టాడు.

సుందరమ్మ కాఫీ తీసుకొచ్చి భర్తకిచ్చింది. జగన్నాథం: "ఇన్ని సార్లు ఎందుకే ...పొద్దున్నే త్రాగాసుగా" అంటూనే కాఫీ త్రాగటం ప్రారంభించాడు.

"ఏమిరా ...రాఘవా ...రాక రాక కాకి తిప్పి వచ్చారే..... ."అన్నాడు జగన్నాథం.

కుర్రవాడు చిన్నగా నవ్వుతూ....

"అక్కకు పరీక్షలు.....మా వూళ్ళో సెంటరు లేదుగా, అందుకని ఈ సెంటరుకే కట్టింది. ..బావ కనిపించాడు.... ... ... నువ్వొస్తావుగా. .. ..ఇక్కడికే వెళ్ళమన్నాడు.

వంట యింటి గుమ్మానికి ఆనుకుని నిలబడి వున్న సుందరమ్మకు ఆ కుర్రవాడి బావ ఎవరో ఎంత ఆలోచించినా అంతు పట్టలేదు.

"నాన్న కనుపించారా...."అన్నాడు జగన్నాథం.

సుందరమ్మ మళ్ళీ ఆశ్చర్యపోయింది తన మామగారు ఆ కుర్రవాడికి బావ. అదసలే అర్థం కాలేదు

"మా నాన్న ఇక్కడే రాజారావుగారింటికి వెళ్ళమన్నారు "అక్కా, ఆయన కూతురూ—ఇద్దరూ కలసి చదువుకున్నారుగా. కాని బావ వెళ్ళేసరికి ఇక్కడికే వెళ్ళమన్నారు" అన్నాడు కుర్రాడు.

"మంచి పనే చేశారు....మనం వుండగా ఇంకొకరి ఇంటికి దేనికిరా ?" అన్నాడు జగన్నాథం.

"పరీక్షలు ఎప్పటినుంచి జానకీ ?" జగన్నాథం అడిగాడు.

"రేపటి నుంచి నాలుగు రోజులు. మునిసిపల్ హైస్కూలులో ..."అంది జానకి.

"స్కూల్ ఫైనల్ పరీక్షలకు కూర్చుంటున్నా వన్నమాట"

"అవు" నన్నట్లు తల వూపింది. జగన్నాథం ఆ అమ్మాయిని ఒకసారి చూసి పెళ్ళాం వైపు చూశాడు. సుందరమ్మ పళ్లెటూళ్ళో పుట్టింది. రెండవ క్లాసులోనే ఆపివేసి చదువు చాలు ననిపించింది అందుకనే పెళ్ళాం వైపు ఆ విధంగా చూశాడు జగన్నాథం.

సుందరమ్మ చదివింది బళ్ళో రెండవ క్లాసే అయినా పుస్తకాలు చక్కగానే చదువుతుంది. కొద్దిపాటిగా నేర్చుకున్న ఆ చదువునే ఇంటి దగ్గరేకుండి అభివృద్ధి చేసుకుంది. చాకలి పద్దులు, బజారునుంచి కావలసిన సరుకుల చీటీలు వ్రాస్తుంది. ఉత్తరాలు కూడా వ్రాయగలదు. కాని, మధ్య మధ్య కొన్ని అక్షరాలు మాత్రం వుండవు . .ఆవిడ వ్రాసిన ఉత్తరం చదవాల్సి వస్తే జగన్నాథం తిప్పలు ఇంకొకళ్ళకి సాధ్యం కాదు.

జగన్నాథం పెళ్ళాన్ని ప్రశ్నించి "బయటికి గది ఖాళీచేయ్ అక్కడ జానకి చదువుకుంటుంది ఇంట్లో గల్లంతు నుకోం లేకుండా చూడు. రేపటినుంచీ తొమ్మిదికల్లా వంటయిపోవాలి. పది గంట లయ్యేసరికి జానకి పరీక్షల్లో కూర్చుంటుంది.... ..." అన్నాడు.

అలాగేనని తల వూపింది సుందరమ్మ.

"ముందు వాళ్ళకు భోజనం పెట్టు" అని జానకిని, కుర్రవాడిని ఉద్దేశించి "లేవండర్రా" అన్నాడు.

"స్నానం చేస్తారా. వేడినీళ్లున్నాయ్" అంది సుందరమ్మ.

ఇద్దరూ స్నానం చేయ మన్నారు భోజనాల కని వంట యింట్లోకి వెళ్ళాయి.

2

జానకి చదువుకు ఏ ఆటంకం లేకుండా సుందరమ్మ అన్ని ఏర్పాటు చేసింది. బయటగది కుర్చీలు వేసి బాగుచేసింది ఆ గది ఒక ప్రక్కగా వుండటంవల్ల ఇంట్లో మనుష్యులు తిరగటానికి యిబ్బంది లేదు. దీపం వెలిగించి పెట్టింది. సాయంకాలం ఆరుగంటలకల్లా వంట చేసి ఇద్దరికీ భోజనాలు పెట్టింది. జగన్నాథం రాత్రికి యింటికి వచ్చి, యీ ఏర్పాట్లన్నీ చూసి తృప్తి పడ్డాడు.

మర్నాడు ఉదయమే సుందరమ్మ లేవలేకపోయింది. జ్వరం తగిలినట్లుగా అనుమానపడి ఓపిక చేసుకుని లేచింది తను లేవకపోతే ఎంతయినా అభాసు జరుగుతుంది కుంపటి రాజేసి పెసరట్లు వేసింది కాఫీ కాచి కూర్చుంది. ఆ అమ్మాయి, పిల్లవాడు నిద్దరలేవగానే యిద్దరికీ టిఫిన్ కాఫీ యిచ్చింది. జానకి మళ్ళీ చదువుకుంటూ కూర్చుంది.

జగన్నాథం నిద్దరలేచి, కాఫీ త్రాగి ఊళ్ళోకి వెళ్ళిపోయాడు .. తిరిగి తొమ్మిదింటికి యింటికి వచ్చేసరికి, జానకి, రాఘవ యిద్దరూ భోజనం చేసి తియారుగా వున్నారు జగన్నాథం వెళ్ళి సైకిలు రిక్షా తీసుకువచ్చాడు.

తనుకూడా జానకితోపాటు పరీక్ష జరిగే చోటుకు వెడతా నన్నాడు రాఘవ. తనూ సైకిలు రిక్షా ఎక్కి కూర్చున్నాడు. వాడి మొగంలో ఆ రిక్షామీద కూర్చున్న ఆనందం వ్యక్తమవుతోంది.

పరీక్ష హాలువద్ద దిగవిడిచి రావటానికి బయలుదేరాడు జగన్నాథం. .

కాని జానకి తమ్ముడికి ఆచోటు తెలుసునని, పైగా తమ్ముడున్నాడని అంది రిక్షావాడు కూడా జగన్నాథానికి బాగా తెలుసు జాగ్రత్తగా తీసుకు వెడతానని వాడు భరోసాయివ్వడంవల్ల కూడా తను కంట విశ్రమం చూసుకున్నాడుజగన్నాథం.

ఆ నాలుగు రోజులూ, పరీక్షకి తీసుకు వెళ్ళి తిరిగి యింటికి తీసుకురావటానికి ఆ రిక్షావాడినే మాట్లాడాడు.

రిక్షా కదిలి వెళ్ళిపోయింది జగన్నాథం యింటిలోకి తిరిగివచ్చాడు మొగంలోనూ చెమట తుడుచుకుంటూ కుర్చీలో కూలబడ్డాడు ...

"ఏంరా దిగ వెట్టివచ్చావా ?" అన్నాడు జగన్నాథం ....

"ఆ " అన్నాడు రాఘవ ..."నేను యింటికి వెడతాను .నాన్న వచ్చేయమన్నారు. "

"మరి జానకీ. . పరీక్షలవనీ యిద్దరూ కలిసే వెడుదురుగానీ...."

"ఉహు....నాన్న దిగవిడచి రమ్మన్నారు" రాఘవునికి వాళ్ళనాన్న ఎంత చెబితే అంత ..మళ్ళీ "అక్కను తీసుకు వెళ్ళటానికి నేనన్నా వస్తాను .... లేకపోతే యిక్కడ రైలు ఎక్కి సరాసరీ ఊళ్ళోనే దిగుతుంది ...అక్కడ స్టేషనుకువస్తానుగా" అన్నాడు.

ఇదేదో అంతకష్టమైనపని కానటుగా. నులభింగా చెప్పేశాడు ఆ కుర్రవాడు కూడా

జగన్నాథం కాదనలేక పోయాడు.

రాఘవుడు రైలుకి వెళ్ళిపోయాడు.

మొత్తానికి నాలుగు రోజులు గడిచిపోయాయ్. సుందరమ్మ మంచం ఎక్కకుండానే మూడు రోజులు గడిపింది యథావిధిగా మర్యాదలతో. నాలుగవ రోజున ఇక లేవలేక పోయింది ఆ రోజునే జానకి ఇంటికి ప్రయాణం. వంట జానకి చేయక తప్పింది కాదు.

"ఈ జ్వరంవచ్చి పడిందమ్మా! నీ చేత చేయించవలసి వచ్చింది."

"దానికేం లేమ్మా. లేవలేకపోతే నువ్వేం చేస్తావ్ ? ఈ మూతానికే నాకు కష్టమేమిటి ?" అంది జానకి.

సుందరమ్మ విచార సూచకంగా నిట్టూర్చింది. భోజనాలు పూర్తయినాక, ఆ రోజు కలవరోజు కావటంవల్ల జగన్నాథం జానకిని రైలు ఎక్కించి వచ్చాడు.

ప్రయాణం ఆయేముందు, సుందరమ్మ తనకు దానమని ఇచ్చిన ఐదు రూపాయలు జానకికి ఇచ్చింది.

"ఐదు ఇస్తునావేమ్మా. రిక్షావాడికి ఇవ్వద్దూ?" అంది జానకి

"వాడికి ఇచ్చేశారులే, నువ్వు తీసుకు వెళ్లు" అంది సుందరమ్మ. జానకి మాట్లాడకుండా నవ్వుకుంటూ తీసుకుని తమ వూరు వెళ్ళిపోయింది.

ఏం లోటూ లేకుండా మర్యాదగా అతిథి సత్కారం చేయగల్గినందులకు జగన్నాథం తృప్తిగానవ్వాడు.

* * * *

రెండు, మూడు నెలలు గడిచిపోయాయ్ .... .జగన్నాథం అన్నగారు స్వంత గ్రామం నుంచి, తిమ్మడి ఇంటికి వచ్చాడు. కుశల ప్రశ్నలు అన్నీ ఆయన అన్నగారు తమ్ముడ్ని ఉద్దేశించి-

"మంచీ, మర్యాదా ఎప్పుడు నేర్చుకుంటావురా? హరిహరాయణగారి కూతురు, కొడుకు వస్తే, కనీసం మంచి నీళ్ళయినా ఇవ్వలేదట మనదల. దీనికి జ్ఞానం వుందా? ఇలా అయితే మన పరువు మర్యాదలు మా బాగానే విలుస్తాయ్ " అన్నాడు కొంచెం కోపంగా.

జగన్నాథం మొగంలో నెత్తురుచుక్క లేదు. తలుపుచాటునుంచి వింటున్న సుందరమ్మ కొయ్యబారిపోయింది

తనని తాను తమాయించుకొని, జగన్నాథం "ఎవరన్నారు ?" అన్నాడు

"ఎవరనట మేమిటి? నాన్నవాళ్ళు యింటికి వెడితేనానకే అందిట మీకోడలు మంచినీళ్లు కావాలా అనికూడా అడగలేదు. మంచి మర్యాదస్థురాలే ... జగన్నాథం వస్తేనే కాని "ఎప్పుడొచ్చారు?" అని అడిగే దిక్కుకూడా లేకుండాపోయింది "అందిట ..నాన్న యింటికివచ్చి ఒకటే తిట్లు .... మరదలుకు. ఆ మాత్రం జ్ఞానం ఉండ నక్కరలా .. ఛీ. మర్యాద హీనులు" అన్నాడు అన్నయ్య

జగన్నాథం మాట్లాడలేదు నెమ్మదిగా లేచి యింటోకి వెళ్ళాడు. సుందరమ్మ దేవుడి పూజ చేద్దామని అక్షింతలు చేసి పెట్టింది. కొన్నిటిని తీసుకున్నాడు. తను కాసేపు నెత్తిమీద వేసుకుని మరికొన్ని పెళ్ళాం నెత్తిమీద వేశాడు.

ఇద్దరూ ఒకరి మొగాలు మరొకరు చూచుకున్నారు ఎవరి నోటి వెంట కూడా ఒక్క మాటైనా రాలేదు

బయటనుంచి జగన్నాథం అన్నయ్య "మర్యాద తెలియని మూఢు" లంటూ బారిగిల బడ్డాడు.

అనంతపురంలో నూనెగింజల పరిశోధక కేంద్రం

త్వరలో నెలకొల్పబడగలదట

అనంతపురం, జనవరి 8— రాయలసీమ జిల్లాలలోని ఎర్ర రేగడి నేలలో బాగా పండే మేలురకం నూనెగింజలను తయారు చెయ్యడానికి ఒక పరిశోధన కేంద్రం అనంతపురంలో త్వరలో నెలకొల్పబడగలదు, ఈ స్కీమును కేంద్ర ప్రభుత్వం నియమించిన నూనెగింజల పరిశోధక సంఘం ఆమోదించి, డబ్బు మంజూరు చేసింది

కాటన్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ శ్రీ జగన్నాథ రావుగారు, జిల్లా వ్యవసాయాధికారి శ్రీ ఆదిశేషా రెడ్డిగారు పట్టణ సమీపంలోని వివిధస్థలాలను పరిశీలించి, పరిశోధక కేంద్రాన్ని నెలకొల్పడానికి 50 యకరాల స్థలాన్ని నిర్ణయించారు, ఇది రాష్ట్రమంతటికి సంబంధించిన కేంద్రం,

జొన్నల పరిశోధన కేంద్రాన్ని నెలకొల్పవలసిందిగా రైతులు ఆంధ్ర ప్రభుత్వాన్ని కోరారు హగరిలోని పరిశోధక కేంద్రం మైసూరుకు చెందుతుంది కనుక ఆంధ్ర రాష్ట్రానికి వేరే జొన్న గింజల పరిశోధక కేంద్రం కావాలని, అందుకు తగిన భూమిని చూపగలమని అనంతపురం జిల్లా గ్రామస్థులు ప్రభుత్వానికి తెలియ జేశారు

గుత్తికి వచ్చిన వ్యవసాయ శాఖ డైరక్టర్ శ్రీ కాంతిరాజ్ రైతులకు రాండు లక్షల రూపాయలు సహాయం చెయ్యబడిందని, 600 బస్తాల పల్లగింజలు, 500 టన్నుల ఎరువులు మంజూరు చెయ్యబడిన వని తెలియ జేశారు.

శ్రీహరిరామలింగ శాస్త్రిగారు

ఖమ్మంమెట్టులో ఘన సన్మానం

ఖమ్మంమెట్టు, జనవరి 3— శ్రీ హరిరామలింగశాస్త్రి గారికి, ఖమ్మంమెట్టు విద్యార్థి సంఘంపక్షాన నిన్న గొప్ప సన్మానం జరిగింది. ఈ సన్మాన సభకు గవర్నమెంట్ హైస్కూల్ హెడ్మాస్టరు శ్రీ వి సూర్యనారాయణరావుగారు అధ్యక్షతవహించారు.

ఖమ్మంమెట్టు హిందీ ప్రేమీమండలి కార్యదర్శి శ్రీ యం. హీరాలాల్ రాయ్, స్థానికి తెలంగాణా రచయితలసంఘ కార్యదర్శి శ్రీ ఊటుకూరు రంగారావు కవిరాజ యస్. యస్. మూర్తిగార్లు ఇతరి పురప్రముఖులు, ఉపాధ్యాయ బృందం మొదలైనవారంతా సమావేశంలో పాల్గొన్నారు.

హెడ్మాస్టర్ శ్రీ వి సూర్యనారాయణరావుగారు శ్రీ శాస్త్రిగారి భాషా సేవనుగురించి, విద్యార్థులయెడ వారికి గల ఆదరానురాగాలను గురించి సభికులకు కొంగించారు. అనంతరం వందలాది విద్యార్థులు, ఆశేష ప్రజానీకం హర్షధ్వనులు, కరతాళాల మధ్య విద్యార్థి సంఘ కార్యదర్శి శ్రీ బి. కోటీశ్వరరావుగారు శాస్త్రిగారికి నూతన వస్త్రాలు, శాలువలు పాతికోపికింతో సహా బహూకరించారు విద్యార్థులలో, యువకులలో, శాస్త్రిగారికి గల పలుకుబడినీ, వారి భాషా పటిమను గురించి, విద్యార్థి సంఘ కార్యదర్శి చెప్పారు.

శ్రీ యం హీరాలాల్ రాయ్ గారు మాట్లాడుతూ, శాస్త్రిగారి కవితాస్వర్గలో ముఖంగా మధుపకు ల్యరూపంలో ప్రవహించిందనీ, వారు తెలుగుభాషకు మేలి అలంకారాలుదిద్ది కవితాశిల్పం రూపొందించే అసాధారణ మేధావులనీ, వారికి ఖమ్మం పట్టణంలో ఇలాంటి సన్మానం జరగడం అపూర్వమూ, ఆనందకరమూనని అన్నారు. కవిరాజ యస్. యస్. మూర్తిగారు శాస్త్రిగారి సేవను గురించి ఉపన్యసించారు.

విద్యార్థి సంఘం ఉపాధ్యక్షులు శ్రీ ఎ. లక్ష్మణరావుగారు, ఇంకా కొందరు విద్యార్థులు ప్రసంగించారు.

"కోటి గుండెల వీణెలు మీటినాడు, ఆతడు సామాన్య కవియా?" అంటూ శ్రీ పూటుకూరు రంగారావు గారు శాస్త్రిగారిని ప్రశంసిస్తూ, పారితోషికల తమకివున్న భక్తికి ఇంతకన్నా ఘనమైన సన్మానం చేయలేకపోవడం శక్తిలోలేమే ననీ, అయినా, "శ్రీ శాస్త్రిగారి కవితా సుధాధారలు తమ సాహిత్య తృష్ణతీర్చిపోవు" అన్నారు.

శ్రీ శాస్త్రిగారు సభికుల కోరికపైన స్వీయ కావ్యగానం చేసి, తను నిరాడంగా గౌరవించినందుకు కృతజ్ఞత తెలిపారు

విద్యార్థిసంఘ కార్యదర్శి వందన సమర్పణతో సమావేశం దిగ్విజయంగా ముగిసింది.

అఫ్రికన్ గనుల పరిస్థితి

యజమానుల వైఖరిపై కార్మిక నాయకుని విమర్శ

ఓడేడాల్ (సౌత్ ఆఫ్రికా), జనవరి 7—దక్షిణాఫ్రికా గనుల కార్మికుల (యూరోపియన్) యూనియన్ నాయకుడు మిస్టర్ గర్ట్ లాంబార్డ్ ఆరంజ్ ఫ్రీస్టేట్ లోని సెంట్ హెలెనావద్ద నున్నజరిగిన సమావేశంలో ప్రసంగిస్తూ, గనుల యజమానులు ప్రస్తుత విధానాన్నే కనుక అనుసరిస్తే 1922 లో కంటె ఎక్కువ ఘోరమైన రక్తపాతం జరగగలదని హెచ్చరించాడు

1922 లో గనుల కార్మికులు సమ్మె చేసినపుడు వారికి, పోలీసులకు మధ్య పాయిన సంఘర్షణలు జరిగాయి

ఉత్తర రొడీషియా లోని యూరోపియన్ గనుల కార్మికుల యూనియన్ ఆఫ్రికన్ గనుల కార్మికులకు విశేషంగా బాధ్యత నివ్వాలని వర్ణపురగనులయజమాని డన్ ఎర్నెస్ట్ ఒపెన్ హెచ్చరిక చేసిన ప్రకటనపై వ్యాఖ్యానించిన సందర్భంలోనే మిస్టర్ లాంబార్డ్ పైవిధంగా హెచ్చరించాడు.

రేడియో

(జనవరి 11, సోమవారం)

విజయవాడ: 357.1 మీటర్లలో ఉ॥ 6.55 స్వాగతం. 7.0 (తె. వా); 7.15 మద్రాసు వివరణ; 7.30 మద్రాసు వరలు; 8.0 (ఆం వా); మ॥ 12.30 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు – మరిపురాని పాత్రలు. కాంట్ ఆఫ్ మాంట్ క్రిస్టో–ప్రసంగం, విద్యార్థుల నరసింహమూర్తి బృంద గానం. 1.0 మద్రాసు వివరలు. 1.30 మద్రాసు ఎ వరలు. 1.40 (హిం. తె వా); 2.0 మద్రాసు బి వరలు; 2.15 ఉన్నత పాఠశాల విద్యార్థుల కార్యక్రమం; 4.0 ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు–ఆకాశ పరిశోధన: గ్రహములను గుర్తించుట–ప్రసంగం, వ్యాయామపాఠము; సా॥ 5.30 నేతి శ్రీరామశర్మ (గా); 6.0 సంగీత శిక్షణ; 6.15 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6.20 వాద్యబృందం; 6.30 గ్రామస్థుల కార్యక్రమం – జానపదగీతం, విశేషాలేమిటి? కాటమరాజు కథ: రచన, కాలనిర్ణయం, ప్రసంగం–ప్రకటనలు, ధరలు, వాతావరణం; 7.0 (తె వా); 7.15 (గ్రామస్థుల కార్యక్రమం–ఆధ్యాత్మ రామాయణ కీర్తనలు, గోష్ఠిగానం; 7.30 రి; 7.45 కాళిదాస కవితాశిల్పము: ప్రకృతి పరిశీలన–ప్రసంగం, విశ్వనాథ సత్యనారాయణ; 8.0 'అనాథ' కథా కాలక్షేపం: జె డేవియల్ భాగవతర్; 9.0 (ఆం. వా); 9.15 ప్రసంగం (ఆం); 9.30 ప్రసారి సమాప్తి.

మద్రాసు ఎ: 211.3 మీటర్లలో ఉ॥ 5.55 స్వాగతం; 7.0 వాద్యసమ్మేళనం; 7.30 ఎస్ బాంద (గా); 8.0 (ఆం వా); మ॥ 1.30 (రి); 1.40 (హిం. వా); 1.50 4.30 (రి); సా॥ 5.30 జయలక్ష్మి రంగనాథన్ (గా); 6.0 (ఆం.వా.,–స్థానిక ప్రకటనలు, వాతావరణం, వాణిజ్యవార్తలు (ఆం); 6.15 శ్యామలాస్వామి (వీ); 7.0 (స్టూడి; 7.50 (రి; 8.30 మైథిలీ జాగేశ్వరన్, 9.0 (ఆం. వా); 10.30 ప్రసార సమాప్తి.

మద్రాసు బి: 270.3 మీటర్లలో ఉ॥ 7.0 (తె. వా); 7.15 వాతావరణ సూచన; మ॥ 12.0 కార్మికుల కార్యక్రమం; 12.30 మాధ్యమిక పాఠశాల విద్యార్థుల కార్యక్రమం; 1.0 (రి); 1.30 (ఆం. వా); 1.40 (రి); 1.50 (తె. వా); 2.0 నిలయ విద్యార్థుల (క్లా); 2.15 ఉన్నత పాఠశాల విద్యార్థుల కార్యక్రమం; 4.0 ప్రాథమిక పాఠశాల విద్యార్థుల కార్యక్రమం; సా॥ 6.15 (రి); 6.30 గ్రామస్థుల కార్యక్రమం; 7.0 (తె. వా); 7.15 (గ్రామస్థుల కార్యక్రమం; 7.30 జంత్రతపమ్మేళనం; 8.0 ఎస్. నీలకంఠ అయ్యర్; 9.15 కోతైకోతి. నాటిక–రచన: రామారావు; 9.30 ఎస్ బాలమురళీకృష్ణ (గా, అన్నకుప్పు రామస్వామి (వ) దండమూడి రామమోహనరావు (మృ); 10.30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్: 411.0 మీటర్లలో ఉ॥ 6.55 (రి); 7.0 (తె. వా); 7.15 (శా. సం); 7.45 ఘ; 8.0 (ఆం హిం వా); 8.30 అంబాపెద్దన్ (ఖ; 8.45 (శ్రీ; మ॥ 12.30 (రి; 1.0 (రి; 1.50 (తె. వా); సా॥ 5.30 (శా. సం; 6.30 (రి); 6.40 స్థానిక ప్రకటనలు; 6.45 (గ్రామసీమ–సతీ సక్కుబాయి హరికథా కాలక్షేపం; 7.0 (తె. వా); 7.15 (గ్రామసీమ–సతీ సక్కుబాయి (కొండక భాగం; 8.0 (ప్రసంగం (హిం); 8.15 కోతల ఉత్తరాలకు జవాబులు; 8.30 (ఘ; 8.30 శంకరరావ్ (సి); 8.45 అంబాపెద్దన్. 9.0 (ఆం. ఉ. వా); 9.30 ఎస్ సీతారామసుబ్బారావు. 10.30 ప్రసార సమాప్తి.

నిల్వ పొగాకు విక్రయం

ప్రభుత్వ సహాయానికి వినతి

గుంటూరు, జనవరి 6—నిల్వ పొగాకు అమ్మకానికి విదేశాలలో వసతులు ఏర్పాటు చేయించాలని, ఎక్సైజ్ పన్ను కట్టించి దేశంలోగల పెద్దరాష్ట్ర ప్యాక్టరీలవారు తక్కువధరకు పొగాకు కొనేటట్టు చేయించాలని ఆంధ్ర మంత్రివర్గం చేసిన తీర్మానానికి హర్షాన్ని తెలియజేస్తూ గుంటూరు పొగాకు మార్కెట్ కమిటి సభ్యులు శ్రీ బా